https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 | సంచిక -337 | తెలంగాణ | బుధవారం | తేదీ: 13.05.2026 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3

## కల్వకుంట్ల కవితకు కోర్టు సమన్లు



- నేడు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- బీసీ రిజర్వేషన్ల కోసం రైల్‌రోకో నిర్వహించిన కవితపై రైల్వే పోలీస్ కేసు
- రైల్ల రాకపోకలకు ఆటంకం కలిగించినందుకు 12 మందిపై ఎఫ్ఐఆర్
- నేడు ఉదయం 10:30 గంటలకు వ్యక్తిగతంగా హాజరుకావాలని కోర్టు ఉత్తర్వులు

2లో..



## పంట కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- పంట కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- తన్నీరు హరీశ్ రావు, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే12:
పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని బీ ఆర్ ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. సిద్దిపేట రూరల్ మండలం బండచెర్లపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారు ఆకస్మికంగా సందర్శించారు. 2లో..

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు



- వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి
- లారీల కాంట్రాక్టర్లు జాప్యం చేస్తే ఉపేక్షించవద్దు.. అవసరమైతే లోపల వెయ్యండి
- గన్నీ బ్యాగులు, హమాలీల కొరత లేకుండా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి
- ప్రతి ఐకేపీ సెంటర్, రైస్‌మిల్లు వద్ద పర్యవేక్షణకు అధికారులను నియమించాలి
- అకాల వర్షా ల నేపథ్యంలో రైతులకు సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు వాడండి.. రవాణా ఆగడానికి వీల్లేదు
- ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు ఇచ్చి అక్రమాలను అడ్డుకోవాలి
- బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం



సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :
రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను మిషన్ మోడ్‌లో వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, సమస్యలు తలెత్తితే సంబంధిత కలెక్టర్లనే బాధ్యులను చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2లో..

## బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు

- నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశం
- మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు
- నేడుమధ్యాహ్నం 2 గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణ
- విచారణ పారదర్శకంగా జరగాలని డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- తనపై హనీట్రాప్ జరిగిందని కరీంనగర్‌లో భగీరథ్ ఫిర్యాదు

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :
కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశాడనే ఆరోపణలతో నమోదైన పోక్సో కేసులో భాగంగా ఈ నోటీసులు ఇచ్చారు. నేడు మధ్యాహ్నం రెండు గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు అందులో స్పష్టం చేశారు.

## నీట్ యూజీ2026 రద్దు

- పేపర్ లీకేజీ నేపథ్యంలో ఎన్‌టీఏ నిర్ణయం
- రాజస్థాన్‌లో ప్రశ్నపత్రం లీకైనట్లు నిర్ధారణ కావడంతో మే 3న జరిగిన పరీక్ష రద్దు
- విద్యార్థుల ప్రయోజనం, పరీక్షా వ్యవస్థపై నమ్మకం కోసమే ఈ కఠిన నిర్ణయం
- కొత్తగా దరఖాస్తు చేయాల్సిన పనిలేదు.. పరీక్ష ఫీజు కూడా అక్కర్లేదు 2లో..
- పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తు.. త్వరలోనే కొత్త పరీక్ష తేదీల ప్రకటన
- ముందే సర్క్యులేట్ అయిన 600 మార్కుల విలువైన ప్రశ్నలు.. పలువురి అరెస్ట్

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :
జాతీయ అర్హత పరీక్ష (నీట్ యూజీ-2026) ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా పెనుదుమారం రేపడంతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) సంచలన నిర్ణయం తీసుకుంది. మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు జాతీయ పరీక్షా వ్యవస్థపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకే ఈ చర్య తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను ప్రకటిస్తామని, అభ్యర్థులు అప్పటి వరకు వేచి చూడాలని సూచించింది.



## మంచి రోజులు వస్తాయి..

- తన్నీరు హరీశ్

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 12:
తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ మంచి రోజులు వస్తాయని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని బీ ఆర్ ఎస్ శాసనసభాపక్ష ఉపనేత మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చెప్పారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో మంగళవారం మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు. గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతులు కూలీలు మాట్లాడుతూ మూడు వారాల కూలీ డబ్బులు తమకు రాలేదని హరీశ్ రావు దృష్టికి తీసుకు వచ్చారు. వడ్లు బి గ్రేడ్ కిందకు రాస్తున్నారని ఆవేదన రైతులు వ్యక్తం చేశారు. 2లో..

## బీఆర్ఎస్ సంస్థాగత ప్రక్షాళన

- సభ్యత్వ నమోదులో డిజిటల్ విప్లవం
- ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో ఆరు గంటల పాటు సాగిన పార్టీ ప్రధాన కార్యదర్శుల కీలక భేటీ
- సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని కేసీఆర్ నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా 71,310 మంది కార్యకర్తలకు డిజిటల్ శిక్షణా తరగతులు
- ప్రతి నియోజకవర్గానికి రాష్ట్ర కమిటీ నుంచి సమన్వయకర్తల నియామకం
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా భవిష్యత్తు కార్యాచరణ సిద్ధం 2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మంగళవారం పార్టీ ప్రధాన కార్యదర్శుల కీలక సమావేశం జరిగింది. దాదాపు ఆరు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న డిజిటల్ విధానాలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ సభ్యత్వ నమోదును కూడా ఇకపై పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ పద్ధతిలోనే నిర్వహించాలని నేతలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

## నీట్ రద్దు కేంద్రానికి సిగ్గుచేటు

- ఎన్‌టీఏ వైఫల్యం విద్యార్థులకు శాపం: కేటీఆర్ ధ్వజం
- పరీక్షకు ముందే వంద ప్రశ్నలు లీకవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం
- 2024లోనూ పేపర్ లీకైందని.. ఎన్డీయే ప్రభుత్వానికి చేతకావడం లేదని విమర్శ 2లో..
- విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని కేటీఆర్ మండిపాటు
- ఎన్‌టీఏ అసమర్థత వల్లే లక్షలాది మంది భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆక్షేపణ



సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :
ప్రశ్నాపత్రం లీక్ కారణంగా నీట్ యూజీ-2026 పరీక్ష రద్దు కావడం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) వైఫల్యం దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది విద్యార్థులకు శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలకు కేఆర్ఎంబీ ఓకే

- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలకు కేఆర్ఎంబీ ఓకే
- సాగర్ నుంచి ఏపీకి 10, తెలంగాణకు 16 టీఎంసీల నీటి విడుదలకు అనుమతి
- శ్రీశైలం ప్రాజెక్టు నుంచి తెలంగాణ అవసరాల కోసం 6 టీఎంసీల కేటాయింపు
- ఇప్పటికే ఏపీ అదనపు నీటిని వాడుకుందని బోర్డుకు ఫిర్యాదు చేసిన తెలంగాణ
- ఆగస్టు 15వ తేదీ వరకు నీటి వినియోగంపై త్రిసభ్య కమిటీ కీలక నిర్ణయం 2లో..




## జూన్ 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- ఈ నెల 21న జరిగే కేబినెట్ భేటీలో పథకం విధివిధానాల ఖరారు
- హైదరాబాద్‌లో సొంత స్థలం ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇళ్ల మంజూరు
- పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపునకు స్పెషల్ డ్రైవ్




సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కానుకగా జూన్ 2వ తేదీ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ విడత కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభిస్తామని, దీనికి సంబంధించిన పూర్తి స్థాయి విధివిధానాలను ఈ నెల 21న నిర్వహించే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. 2లో..



# పంట కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- తన్నీరు హరీశ్ రావు, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే**

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే12:

పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని బీ ఆర్ ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. సిద్దిపేట రూరల్ మండలం బండచెర్లపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారు ఆకస్మికంగా సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి బాధలు విన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి, మంత్రులు వెంటనే కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల కష్టాలను తెలుసుకోవాలి. మొక్కజొన్న (మక్కలు), పొద్దు తిరుగుడు, శనగలు విక్రయించిన రైతులకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా చెల్లింపులు అందలేదు. మార్కెట్లలో సగం పైగా పంట నిల్వలు పేరుకుపోయి ఉన్నాయి. రైతులు 40 రోజుల నుండి ఎదురు చూస్తున్నారు. వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత తీవ్రంగా ఉంది. ఆర్టీఏ అధికారులు, వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసులను రంగంలోకి దించి, రోడ్లపై వెళ్లే ఖాళీ వాహనాలను మళ్లించి వెంటనే ధాన్యం తరలించాలి. రైస్ మిల్లులు ధాన్యం దించుకోవడం లేదు. ప్రభుత్వం రైస్ మిల్ అసోసియేషన్లతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలి. ప్రతి రైస్ మిల్లు వద్ద ఒక పౌరసరఫరాలు లేదా రెవెన్యూ అధికారిని నియమించి పర్యవేక్షించాలి. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడం మానేసి, ప్రశ్నించిన వారిపై తిరుగుదాడి చేయడం, కేసులు పెట్టడం వంటి చర్యలకు పాల్పడుతోంది. ఈ విధానం సరైంది కాదు. వర్షాలు పడి పంట తడవక ముందే యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలి. గతంలో మేం ఉన్నప్పుడు ఉమ్మడి మెదక్ జిల్లాలో అధికారులందరితో సమీక్షలు నిర్వహించి సమస్యలు లేకుండా చూశాం. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వెళ్లిన ధాన్యాన్ని దించుకోవడం లేదు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా అస్తవ్యస్త పరిస్థితి నెలకొంది. రైతులు తమ పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్దే నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. ఎరువులు, కరెంట్, సాగునీరు.. చివరకు పండించిన పంటను అమ్ముకోవడంలో కూడా రైతులకు ఈ ప్రభుత్వంలో తిప్పలు తప్పడం లేదు. మార్చి 22వ తేదీన సిద్దిపేట సభలో రేవంత్ రెడ్డి 45 రోజుల్లో రైతు బంధు నిధులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాని, 52 రోజులు దాటినా రైతులకు ఆ నిధులు అందలేదు. సిద్దిపేట మార్కెట్ యార్డులో మొక్కజొన్న రైతులు గోనె సంచుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సంచులు ఇవ్వకపోవడంతో రైతులు బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు. అటు ముఖ్యమంత్రికి, ఇటు మంత్రులకు ప్రజల సమస్యల పట్ల కనీస పట్టింపు లేదు. సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, వాటి పరిష్కారం కోసం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైంది" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా నిద్ర లేవాలి, సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. ఢిల్లీ చుట్టూ తిరగడం మానేసి, రైతుల కష్టాలను చూడాలి. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి" అని డిమాండ్ చేశారు.



# మంచి రోజులు వస్తాయి..

**-తన్నీరు హరీశ్**

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 12:

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ మంచి రోజులు వస్తాయని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని బీ ఆర్ ఎస్ శాసనసభాపక్ష ఉపనేత మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చెప్పారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో మంగళవారం మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు. గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతులు కూలీలు మాట్లాడుతూ మూడు వారాల కూలీ డబ్బులు తమకు రాలేదని హరీశ్ రావు దృష్టికి తీసుకు వచ్చారు. వడ్లు బి గ్రేడ్ కిందకు రాస్తున్నారని ఆవేదన రైతులు వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలోనే కొనుగోళ్లు బాగున్నాయని రైతులు చెప్పారు. మళ్ళీ మంచి రోజులు రావాలని, కేసీఆర్ పాలన రావాలంటూ రైతులు ఆకాంక్షించారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులకు, ఫ్యాక్టరీలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నాడని రైతులు విమర్శించారు. రైతులు ఉపాధి హామీ కూలీల మాటలు విన్న హరీశ్ రావు వారికి ధైర్యం చెప్పారు. "మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయని కేసీఆర్ గారు మళ్ళీ వస్తారు"అని భరోసా కల్పించారు.

# రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలకు కేఆర్ఎంబీ ఓకే

**-సాగర్ నుంచి ఏపీకి 10, తెలంగాణకు 16 టీఎంసీల నీటి విడుదలకు అనుమతి**
**-శ్రీశైలం ప్రాజెక్టు నుంచి తెలంగాణ అవసరాల కోసం 6 టీఎంసీల కేటాయింపు**
**-ఇప్పటికే ఏపీ అదనపు నీటిని వాడుకుందని బోర్డుకు ఫిర్యాదు చేసిన తెలంగాణ**
**-ఆగస్టు 15వ తేదీ వరకు నీటి వినియోగంపై త్రిసభ్య కమిటీ కీలక నిర్ణయం**

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తాగునీటి అవసరాలను తీర్చేందుకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) నిర్ణయించింది. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు కీలక అంగీకారం కుదిరింది. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖ ఈఎన్సీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని నీటి లభ్యత మరియు అవసరాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుత నీటి నిల్వల దృష్ట్యా ఆగస్టు 15వ తేదీ వరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీల నీటిని వాడుకునేందుకు బోర్డు అనుమతించింది. అదే సమయంలో తెలంగాణకు సాగర్ నుంచి 16 టీఎంసీలు, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 6 టీఎంసీల నీటిని వినియోగించుకోవడానికి అంగీకారం తెలిపింది. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ప్రాజెక్టుల్లోకి ఆశించిన స్థాయిలో ప్రవాహాలు వచ్చే వరకు ఈ కేటాయింపులు వర్తిస్తాయని అధికారులు పేర్కొన్నారు. అయితే, ఈ సమావేశంలో తెలంగాణ అధికారులు ఆంధ్రప్రదేశ్ నీటి వినియోగంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏపీ ఇప్పటికే తమ వాటా కంటే ఎక్కువ నీటిని వాడుకుందని బోర్డు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన కేఆర్ఎంబీ, నీటి వినియోగంపై పారదర్శకంగా వ్యవహరించాలని ఇరు రాష్ట్రాలకు సూచించింది. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కేటాయించిన మేరకు మాత్రమే నీటిని వినియోగించుకోవాలని స్పష్టం చేసింది.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు

**- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి**
**-లారీల కాంట్రాక్టర్లు జాప్యం చేస్తే ఉపేక్షించవద్దు.. అవసరమైతే లోపల వెయ్యండి**
**-గన్నీ బ్యాగులు, హమాలీల కొరత లేకుండా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి**
**-ప్రతి ఐకేపీ సెంటర్, రైస్‌మిల్లు వద్ద పర్యవేక్షణకు అధికారులను నియమించాలి**
**-అకాల వర్షా ల నేపథ్యంలో రైతులకు సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి**
**-లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు వాడండి.. రవాణా ఆగడానికి వీల్లేదు**
**-ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు ఇచ్చి అక్రమాలను అడ్డుకోవాలి**
**-బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం**

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :



రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను మిషన్ మోడ్‌లో వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, సమస్యలు తలెత్తితే సంబంధిత కలెక్టర్లనే బాధ్యులను చేస్తామని సీఎం స్పష్టం చేశారు. ధాన్యం రవాణా విషయంలో జాప్యాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారు. ఒప్పందం ప్రకారం సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని, అవసరమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. లారీల కొరత ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు లేదా ఇతర వాహనాలను వినియోగించుకోవాలని రవాణా శాఖ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు. రవాణా సజావుగా సాగేలా చూడటం అధికారుల ప్రాథమిక బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందజేయాలని, దీనివల్ల తాలు, తరుగు పేరుతో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని సూచించారు. లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు స్థానికంగా ఉండే హమాలీలను పెద్ద సంఖ్యలో వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. గోదాముల సమస్య ఉన్న ప్రాంతాల్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అవసరమైతే రైతుబజార్లు, ఫంక్షన్ హాళ్లను ధాన్యం నిల్వకు ఉపయోగించుకోవాలని, అక్కడి నుంచి క్రమంగా ప్రధాన గోదాములకు తరలించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రతి అధికారి జవాబుదారితనంతో వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలకు వెనకాడదని హెచ్చరించారు. మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. అవసరమైన చోట్ల పోలీస్ శాఖ సహాయం తీసుకుని కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్ వద్ద ఒక అధికారిని, ప్రతి రైస్ మిల్లు వద్ద ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి కొనుగోలు, మిల్లింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం కలగకుండా శాశ్వత పరిష్కారాల దిశగా యంత్రాంగం పనిచేయాలని రేవంత్ రెడ్డి కోరారు. ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ ఇచ్చే సూచనలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసేందుకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని, దీనికోసం ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికలు పంపాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని, వారికి ఎక్కడా అన్యాయం జరగకూడదని పునరుద్ఘాటించారు.

# బీఆర్ఎస్ సంస్థాగత ప్రక్షాళన

**-సభ్యత్వ నమోదులో డిజిటల్ విప్లవం**
**-ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో ఆరు గంటల పాటు సాగిన పార్టీ ప్రధాన కార్యదర్శుల కీలక భేటీ**
**-సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని కేసీఆర్ నిర్ణయం**
**-రాష్ట్రవ్యాప్తంగా 71,310 మంది కార్యకర్తలకు డిజిటల్ శిక్షణా తరగతులు**
**-ప్రతి నియోజకవర్గానికి రాష్ట్ర కమిటీ నుంచి సమన్వయకర్తల నియామకం**
**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా భవిష్యత్తు కార్యాచరణ సిద్ధం**

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మంగళవారం పార్టీ ప్రధాన కార్యదర్శుల కీలక సమావేశం జరిగింది. దాదాపు ఆరు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న డిజిటల్ విధానాలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ సభ్యత్వ నమోదును కూడా ఇకపై పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ పద్ధతిలోనే నిర్వహించాలని నేతలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యంగా కేసీఆర్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

డిజిటల్ మెంబర్‌షిప్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35,655 పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఒక్కో బూత్‌కు ఇద్దరు చొప్పున మొత్తం 71,310 మంది కార్యకర్తలకు డిజిటల్ విధానాలపై అవగాహన కల్పించనున్నారు. ప్రతి నియోజకవర్గానికి రాష్ట్ర కమిటీ నుంచి ఒక సమన్వయకర్తను, అలాగే ప్రతి మండలం మరియు మున్సిపల్ బాడీకి ప్రత్యేక 'సభ్యత్వ సమన్వయ కమిటీ'లను రానున్న రెండు మూడు రోజుల్లోనే నియమించనున్నారు. ఈ మార్పుల ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని నాయకత్వం భావిస్తోంది. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పార్టీకి చెందిన పలువురు మాజీ మంత్రులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఇతర రాజకీయ సవాళ్లపై నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేస్తూనే, ప్రజల్లోకి పార్టీని మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. త్వరలోనే జిల్లా పర్యటనల ద్వారా క్యాడర్‌తో నేరుగా మమేకం కావాలని, విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించాలని అధినేత కేసీఆర్ ఈ సందర్భంగా సూచించారు.

# జూన్ 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

**-ఈ నెల 21న జరిగే కేబినెట్ భేటీలో పథకం విధివిధానాల ఖరారు**
**-హైదరాబాద్‌లో సొంత స్థలం ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇళ్ల మంజూరు**
**-పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపునకు స్పెషల్ డ్రైవ్**

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కానుకగా జూన్ 2వ తేదీ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ విడత కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభిస్తామని, దీనికి సంబంధించిన పూర్తి స్థాయి విధివిధానాలను ఈ నెల 21న నిర్వహించే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి స్థలాలను తక్షణమే గుర్తించి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలో సొంత స్థలాలు కలిగి ఉన్న అర్హులకు ఈ నెలాఖరులోపే ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం హయాంలో నిర్మించి, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అందజేసేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూముల రక్షణ విషయంలో తమ ప్రభుత్వం రాజీపడబోదని, భూముల అన్యాక్రాంతానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పొంగులేటి హెచ్చరించారు. గృహనిర్మాణ ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేదలందరికీ ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# నీట్ యూజీ-2026 రద్దు

**- పేపర్ లీకేజీ నేపథ్యంలో ఎన్‌టీఏ సంచలన నిర్ణయం**
**-రాజస్థాన్‌లో ప్రశ్నపత్రం లీకైనట్లు నిర్ధారణ కావడంతో మే 3న జరిగిన పరీక్ష రద్దు**
**-విద్యార్థుల ప్రయోజనం, పరీక్షా వ్యవస్థపై నమ్మకం కోసమే ఈ కఠిన నిర్ణయం**
**-కొత్తగా దరఖాస్తు చేయాల్సిన పనిలేదు.. పరీక్ష ఫీజు కూడా అక్కర్లేదు**
**-పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తు; త్వరలోనే కొత్త పరీక్ష తేదీల ప్రకటన**
**-ముందే సర్క్యులేట్ అయిన 600 మార్కుల విలువైన ప్రశ్నలు.. పలువురి అరెస్ట్**

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :

జాతీయ అర్హత పరీక్ష (నీట్ యూజీ2026) ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా పెనుదుమారం రేపడంతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) సంచలన నిర్ణయం తీసుకుంది. మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు జాతీయ పరీక్షా వ్యవస్థపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకే ఈ చర్య తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను ప్రకటిస్తామని, అభ్యర్థులు అప్పటి వరకు వేచి చూడాలని సూచించింది. రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో పరీక్షకు 42 గంటల ముందే వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం లీకైనట్లు దర్యాప్తులో తేలింది. సుమారు 600 మార్కుల విలువైన ప్రశ్నలు యథాతథంగా ఉన్న ఒక ప్రాక్టీసు పేపరును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేరళలో ఎంబీబీఎస్ చదువుతున్న ఒక విద్యార్థి ద్వారా ఈ మెటీరియల్ సికార్‌లోని కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లకు చేరినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వివరించారు. ఈ సమాచారాన్ని ఒక్కో విద్యార్థికి రూ. 20 వేల నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ కేసు విచారణను కేంద్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది. లీకేజీకి కారణమైన మూలాలను గుర్తించేందుకు లోతైన దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటికే ఈ వ్యవహారానికి సంబంధించి పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, కేవలం అధికారిక ప్రకటనలనే అనుసరించాలని ఎన్‌టీఏ విద్యార్థులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసింది. విద్యార్థులపై ఆర్థిక భారం పడకుండా ఎన్‌టీఏ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త పరీక్ష కోసం అభ్యర్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, అదనపు ఫీజు కూడా చెల్లించనక్కర్లేదని స్పష్టం చేసింది. గతంలో చెల్లించిన ఫీజులనే పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. పరీక్ష తేదీలను ఖరారు చేసిన తర్వాత కొత్త అడ్మిట్ కార్డులను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొంది. పరీక్ష రద్దు నిర్ణయం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కొంత ఇబ్బంది కలిగించే అంశమే అయినప్పటికీ, పారదర్శకత కోసం ఇది తప్పనిసరి అని ప్రభుత్వం అభిప్రాయపడింది. ఒకవేళ ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్తే నిజాయితీగా పరీక్ష రాసిన విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉందని ఎన్‌టీఏ తన ప్రెస్ రిలీజ్‌లో పేర్కొంది. దేశవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా వ్యవహరిస్తోంది.

# నీట్ రద్దు కేంద్రానికి సిగ్గుచేటు..

**ఎన్‌టీఏ వైఫల్యం విద్యార్థులకు శాపం: కేటీఆర్ ధ్వజం**
**-పరీక్షకు ముందే వంద ప్రశ్నలు లీకవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం.**
**-2024లోనూ పేపర్ లీకైందని.. ఎన్డీయే ప్రభుత్వానికి చేతకావడం లేదని విమర్శ.**
**-విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని కేటీఆర్ మండిపాటు.**
**-ఎన్‌టీఏ అసమర్థత వల్లే లక్షలాది మంది భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆక్షేపణ.**

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :

ప్రశ్నాపత్రం లీక్ కారణంగా నీట్ యూజీ2026 పరీక్ష రద్దు కావడం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) వైఫల్యం దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది విద్యార్థులకు శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందురోజే లీక్ అయ్యాయంటే వ్యవస్థ ఎంతగా దిగజారిందో అర్థమవుతోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని కేటీఆర్ ఆక్షేపించారు. గతంలో 2024లోనూ ఇలాగే ప్రశ్నాపత్రం లీకైందని గుర్తు చేసిన ఆయన, అప్పట్లో జరిగిన తప్పిదాల నుంచి కేంద్రం ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. పదేపదే ఇలాంటి ఘటనలు పునరావృతమవడం విద్యార్థుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తోందని, వారి భవిష్యత్తుతో కేంద్రం చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. జాతీయ స్థాయి పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించలేని స్థితిలో ఎన్డీయే ప్రభుత్వం ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్‌టీఏలో జరుగుతున్న వరుస వైఫల్యాలకు కేంద్రమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది అభ్యర్థులు పడుతున్న వేదనకు సమాధానం చెప్పాలని, ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు

**-నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశం**
**-మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు**

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశాడనే ఆరోపణలతో నమోదైన పోక్సో కేసులో భాగంగా ఈ నోటీసులు ఇచ్చారు. నేడు మధ్యాహ్నం రెండు గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు అందులో స్పష్టం చేశారు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా పరిగణిస్తోంది. కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో విచారణలో ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే డీజీపీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో కేసు దర్యాప్తును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. దీంతో అధికారులు వేగంగా దర్యాప్తు జరుపుతూ సాక్ష్యాధారాలను సేకరిస్తున్నారు. మరోవైపు తనపై వస్తున్న ఆరోపణలను బండి భగీరథ్ తోసిపుచ్చారు. తనను ఎవరో కావాలనే హనీట్రాప్ చేశారని పేర్కొంటూ ఆయన కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఒకవైపు సిట్ దర్యాప్తు, మరోవైపు భగీరథ్ చేసిన హనీట్రాప్ ఆరోపణలతో ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. రేపు జరిగే విచారణలో భగీరథ్ ఎలాంటి వాంగ్మూలం ఇస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## కల్వకుంట్ల కవితకు కోర్టు సమన్లు

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12 :

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఇటీవల కామారెడ్డిలో ఆమె ఆధ్వర్యంలో భారీ రైల్‌రోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం వల్ల రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, రైల్వే నిబంధనలను ఉల్లంఘించారన్న ఆరోపణలతో పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కవితతో పాటు మరో 12 మందిపై రైల్వే యాక్ట్‌లోని యూ/సెక్షన్ 147, 74(ఏ) కింద రైల్వే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. .సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఈ కేసును విచారణకు స్వీకరించి, కవితకు సమన్లు జారీ చేసింది. నేడు ఉదయం 10.30 గంటలకు ఆమె న్యాయస్థానం ముందు హాజరు కావాలని జడ్జి ఆదేశించారు.






# కొనుగోళ్ల పై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు

**-అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి**
**-కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి**
**-స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి**
**-ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీఎంలు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి**
**-ధాన్యం కొనుగోళ్లపై వచ్చే ప్రతికూల వార్తలకు వెంటనే స్పందించాలి**
**-జిల్లా కలెక్టర్లు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలి**
**-మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం రేవంత్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 12**

ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను హెచ్చరించారు.మంగళవారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దానసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మెదక్ ఐడీఓసీ నుండి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు సాధారణ విధానాన్ని విడిచి మిషన్ మోడ్‌లో పని చేయాలని, కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలను జిల్లా కలెక్టర్లు వెంటనే స్పందించి పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు. తప్పుడు వార్తలను ఎదుర్కోవడంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావద్దని, రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు.ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు.హమాలీలు, గన్నీసంచులు, నిల్వ సామర్థ్యం అంశాలపై కలెక్టర్లతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీఓ రమాదేవి జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కలెక్టర్

**-కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిని మిల్లులకు తరలించాలి..**
**- ధాన్యాన్ని విల్లులకు తలించేందకు ప్రత్యేక చర్యలు**
**-ఇప్పటి వరకూ 21, 208 రైతుల నుంచి 1,00,534 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 9710 మంది రైతులకు 111.90.కోట్ల రూపాయలు చెల్లింపులు**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 12**

కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని *జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబందిత అధికారులను మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 21, 208 రైతుల నుంచి 1,00,534 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 9710 మంది రైతులకు 111.90.కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం నిల్వలు లేకుండా వెను వెంటనే విల్లులకు తలించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వేగవంతంగా రవాణా చేయుటకు దిశనిర్దేశం చేశారు. కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లారీ ల పైనే ఆధార పడకుండా అవసరమైతే ఇతరాత్ర వాహనాలను ద్వారా మిల్లులకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోజువారిగా కేంద్రాలో గల నిల్వలు, మిల్లులకు తరలించిన వివరాల నివేదికలను సమర్పించాలని కలెక్టర్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.ధాన్యాన్ని మిల్లులకు తరలించుటలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని నిర్వహకులకు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని సంచులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో ఉండే ప్రతి దాన్యం గింజను మిల్లులకు తరలించే వరకు శ్రమించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తెవాలన్నారు. అలాగే ధాన్యాన్ని కొనుగోలు చేసిన వివరాలు , మిల్లులకు రవాణా చేస్తున్న ధాన్యం వివరాలను సంబంధిత రిజిష్టర్లలో పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు.



# దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మంగళవారం రైతులు 125 క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాల్ కు రూ.2411 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2100 ధర పలికింది. అలాగే 44 క్వింటాళ్ల హంస ధాన్యాన్ని రైతుల విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ.1801 ధర పలికింది. అలాగే అతి తక్కువగా 1701 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.




# ప్రశాంతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 12**

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి.బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో పాటు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..సమాజంలో సౌభ్రాతృత్వం, ప్రేమ, పరస్పర గౌరవం పెంపొందించే ఈ పవిత్ర పండుగను అందరూ ఐకమత్యంతో నిర్వహించాలని సూచించారు.బక్రీద్ పండుగ త్యాగానికి, సేవాభావానికి ప్రతీక అని పేర్కొంటూ, పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం అన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..బక్రీద్ సందర్భంగా మసీదులు, ప్రార్థనా స్థలాలు ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని వెల్లడించారు. ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించి పండుగను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,ఆర్డీఓ రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి వెంకట స్వామి, మున్సిపల్ కమిషనర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు, డి ఎస్ పి లు ,సి ఐ లు తదితరులు పాల్గొన్నారు.








# చిన్ని మల్లన్న దేవాలయంలో ఘనంగా స్వాముల పూజలు

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

చేర్యాల పట్టణములోని చిన్ని మల్లన్న దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం హనుమాన్ దీక్ష స్వాములు స్వామికి పాలాభిషేకం, చందనం వేసి పూలమాలలు సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం భజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు ఆలయ అధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య ధర్మకర్తలు దూడం వెంకటేశం, నాగుల వెంకటేశం, తౌట రవీందర్, ఇప్పకాయల రామచంద్రం, ఆలయ పూజారి ఇప్పకాయల భాస్కర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొక్కుల సురేందర్ కార్యదర్శి పాము బాలనర్సయ్య కోశాధికారి మలిపెద్ది వెంకటేశం స్వాములు బత్తపు రాజు,శివ గారి అంజయ్య, శ్రీశైలం, ఇప్పకాయల మల్లేశం మహిళామణులు పాల్గొన్నారు.

# బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలి

**– సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ డిమాండ్**

**దౌల్తాబాద్ మే 12(సిద్దిపేట టైమ్స్):**



మైనర్ బాలికకు న్యాయం చేయాలని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత కేసులో బాధిత బాలికకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. చట్ట ప్రకారం అన్ని కేసుల్లో సమానంగా విచారణ జరగాలని, ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా న్యాయం అందించాలని ఆమె సూచించారు.పోక్సో కేసులలో తక్షణ విచారణ జరిపి బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ సంస్థ పోరాటం కొనసాగిస్తుందని మహమ్మద్ సుల్తాన ఉమర్ తెలిపారు.



# లింగరాజుపల్లిలో ఇంటికి తీసుకెళ్లే పోషకాహార పంపిణీ కార్యక్రమం

**దౌల్తాబాద్ మే 12 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు ఇంటికి తీసుకెళ్లే పోషకాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పోషకాహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మహిళలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీకాంత్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్ యశోద తోపాటు ఆయమ్మ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# గాజులపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషకాహార పంపిణీ

**దౌల్తాబాద్ మే 12 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలోని 2వ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లలకు నెలకు సంబంధించిన పోషకాహార ఫుడ్‌ను సర్పంచ్ పంజా స్వామి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పంజా స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి లబ్ధిదారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, గర్భిణీల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడి కేంద్రాల పాత్ర కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్యామల మేడం, ఆయా మంజుల, కమిటీ సభ్యులు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సన్మానం

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 12 ***

నగరం గ్రామ పంచాయతీ కార్యాలయం యందు గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల సురేష్ బాబు మరియు గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో పదవ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన 14 మంది విద్యార్థులకు మెమెంటో మరియు శాలువలతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ఉప సర్పంచ్ గుగ్లోత్ నాజం, వార్డు మెంబెర్స్ లక్ష్మణ్, లావణ్య,విజయ, కనకవ్వ మరియు సుభాష్ మరియు విద్యార్థులు మరియు తల్లి తండ్రులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది నర్సింలు,తులసీరాం లుపాల్గొన్నారు.



# రంగధాంపల్లి పంచవటి హనుమాన్ దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి..

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 13**


రంగదాంపల్లి పంచవటి హనుమాన్ దేవాలయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని కుటుంబ సమేతంగా హారతిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



# 23న దేవరకద్రలో హిందూ సమ్మేళనం

**-శ్రీనివాస గార్డెన్ లో సమావేశం**
**-ముఖ్య అతిథిగా హాజరవుతున్న శ్రీ శ్రీ శ్రీ శంకర్ స్వామీజీ**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 23న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆరోజు సాయంత్రం 6 గంటలకు ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ శ్రీ మానికేశ మహాసంస్థానం దామర్ చేడ్, తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత మార్గదర్శకుడు శ్రీ శ్రీ శ్రీ శంకర స్వామి హాజరవుతున్నారు. అలాగే వక్త సంస్కార భారతి ప్రాంత సంఘటన మంత్రి శ్రీ జమాల్ పూర్ నిరంజన్, మహిళా వక్త హైకోర్టు న్యాయవాది, సామాజిక కార్యకర్త శ్రీమతి మౌనిక సుంకర హాజరవుతున్నారు. ఈ సందర్భంగా సమ్మేళనంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, హనుమాన్ చాలీసా పారాయణం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కావున ఈ కార్యక్రమానికి ఆత్మీయ హైందవ సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని హిందూ సమ్మేళన ఉత్సవ సమితి అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కల్వ నరేష్ కుమార్, కోశాధికారి భాస్కర్ కోరారు.



# పెళ్లికూతురుకు పుస్తేమెట్టేలు అందజేసిన హైకోర్టు న్యాయవాది

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ లో మంగళవారం చుక్కల సత్తయ్య కుమార్తె ప్రధానం కార్యక్రమానికి హైకోర్టు న్యాయవాది,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెళ్లి కూతురుకు ఆయన పుస్తెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, సరోజ్ రెడ్డి యువసేన తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం సేకరణ వేగవంతంగా చేయాలి

**--జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**సిద్దిపేట టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 12**

ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్, పోలీస్, గ్రామీణాభివృద్ధి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు,ఇతర శాఖల అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందో అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లుల లో ఎంతమంది హమాలిలు ఉన్నారని , ఎన్ని లారీలు ఉన్నాయని తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత వేగంగా జరగాలని, అన్లోడింగ్ ప్రక్రియలో హమాలీల సంఖ్య పెంచుకోవాలని, లారీల సంఖ్యను పెంచాలని, లారీలు అందుబాటులో లేకుంటే డీసీఎంలు, ట్రాక్టర్లను కూడా అనుమతించాలని , అధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉండాలని,అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలనీ అధికారులను ఆదేశించారు. మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి లారీలను అందుబాటులో ఉంచలన్నారు. డి ఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీఓ రమాదేవి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు

# తెలుగు విశ్వవిద్యాలయంలో డిగ్రీ, డిప్లొమా యోగా కోర్సులు

**-ఒప్పందం కుదుర్చుకున్న భారత్ స్వాభిమాన్ ట్రస్ట్**
**-విద్య, కార్పొరేట్ సంస్థల్లోయోగ టీచర్లకు డిమాండ్**
**-భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సంఘటన కార్యదర్శి నందనం కృపాకర్**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 12**

యోగాలో డిగ్రీ, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులను అందిస్తున్నట్లు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సంఘటన కార్యదర్శి నందనం కృపాకర్ తెలిపారు. ఈ మేరకు సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని చెప్పారు. పతంజలి యోగ సమితి భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ తెలంగాణ గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రమంతా.. నిత్యం యోగా తరగతులు నిర్వహిస్తూ వేలాదిమందికి ఉచితంగా శిక్షణ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.విద్య,కార్పొరేట్ సంస్థల్లో పెరుగుతున్న యోగ టీచర్ల అవసరాన్ని దృష్టిలోపెట్టుకుని ప్రామాణిక పద్ధతిలో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు విస్తృతంగా కల్పించాలనే సంకల్పంతో పలు యోగ కోర్సులను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అసిస్టెంట్ యోగ టీచర్ కేటగిరిలో యువతకు వంద గంటలపాటు శిక్షణ ఇచ్చి తదుపరి ప్రాక్టికల్ పరీక్ష, రాత పరీక్షలు నిర్వహించి పతంజలి యోగ పీట్ నుండి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు.యోగ టీచర్ గా స్థిరపడి యోగసేవ కూడా చేసే వారికి ముఖ్య యోగ శిక్షకుల శిక్షణను పతంజలి యోగ పీట్ హరిద్వార్ పర్యవేక్షణలో అందిస్తామని, ఇలా శిక్షణ పొందిన వ్యక్తులు రోజు రెండుగంటలు ఉచిత యోగసేవలు సమాజానికి అందించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.వైసీబి కోర్సులను లెవెల్ 1 నుండి 4 వరకు శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఆయుష్ డిపార్ట్మెంట్, యోగ సర్టిఫికేషన్ బోర్డు ద్వారా సర్టిఫికెట్ అందిస్తామని వివరించారు. ఇప్పటివరకు 22 బ్యాచులకు శిక్షణ



ఇచ్చామని కృపాకర్ అన్నారు. పై రెండు కోర్సులు చేసిన వందలాదిమంది పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు,పీఎం శ్రీ స్కూళ్ళు, సీబీఎస్ఈ స్కూళ్ళు,ఆయుష్ విభాగం ఆరోగ్య కేంద్రాల్లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కృపాకర్ తెలిపారు.అయితే ఈ నియామకాలకు సంబంధించి ఏదైన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ,డిప్లొమా, పీజీడిప్లొమా అడుగుతున్నారని, అందులో భాగంగానే సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని చెప్పారు. గతంలో ఈ కోర్సులను వివిధ రాష్ట్రాలకు వెళ్లి చేయాల్సి వచ్చేదని, ఇకనుండి ఇక్కడే వాటిని పూర్తి చేయవచ్చని తెలిపారు.

# ఆంజనేయ స్వామికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూజలు

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ పై పురోహితుల అక్షింతలు తల్లి ఆశీర్వచనం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ముగిసిన చింత గుట్ట గరుడా ఆంజనేయ ప్రథమ వార్షికోత్సవం..





**-పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ రావు..**

**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 12:**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి పరిధిలోని చింతగట్టు గరుడ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళ వారం హనుమాన్ జయంతి యూత్ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి అంజనాద్రి అని పేరు పెట్టారు. దాతలు, భక్తులు, స్నేహితుల సహకారంతో ఆలయ ధర్మకర్త బెజుగం నర్మద రవీంద్ర ప్రసాద్ దంపతులు ఆలయ ప్రాంగణంలో 12 గదులతో కూడిన నిత్యాన్న ప్రసాద వితరణ భవనాన్ని నిర్మించేందుకు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శంకు స్థాపన చేశారు. మాఉదయం 7.30 గంటలకు గణపతి పూజ, పంచ వాక్య పుణ్యాహవాచనం, అష్టాదశ కలశ అభిషేకము, అలంకరణ, బలిదానం, పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. 41 రోజులుగా హనుమాన్ దీక్షలో ఉన్న భక్తులు మాల విరమణ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు హనుమాన్ మాల విరమణ చేశారు. బీఆర్ఎస్ శాసన సభా పక్ష ఉపనేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పక్కనే బండపై సొరికెలో వెలిసి ఉన్న లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మ కర్త బెజుగం నర్మద రవీంద్ర ప్రసాద్ సంకల్పంతో భక్తులు, దాతలు అందించే విరాళాలతో ఆలయం వద్ద 12 గదులతో నిర్మించే అన్న ప్రసాద వితరణ భవనానికి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. సాయంత్రం ఒంటె, గుర్రాల రథముపై స్వామి వారి శోభాయాత్ర దేవాలయం నుంచి భాషా గూడెం, తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, బందారం గ్రామాల ద్వారా దేవాలయం వరకు కొనసాగింది. శోభాయాత్ర వెంట హనుమాన్ భక్తులు ద్విచక్ర వాహన ర్యాలీగా వెళ్లారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి, భాష గూడెం, కొనాయిపల్లి, కొండపాక మండలం బందారం గ్రామాల మధ్య తిమ్మాయిపల్లి శివారులో చింత గుట్టపై ఏకశిలా శ్రీ గరుడాంజనేయ స్వామి ఆలయం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా భక్తుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మిక వైభవంతో వెలసిన ఈ క్షేత్రం ప్రపంచంలోనే అరుదైన ఆలయంగా ప్రసిద్ధి చెందుతోంది. ఏకశిలపై గరుత్మంతుడు, ఆంజనేయ స్వామి ఎదురెదురుగా స్వయంభువులుగా వెలసి ఉండటం ఈ ఆలయానికి ప్రత్యేక గుర్తింపును తీసుకు వచ్చింది. సాధారణంగా హనుమంతుని ఆలయాలు ప్రత్యేకంగా దర్శనమిస్తుంటే... చింత గుట్టలో మాత్రం విష్ణు భక్తులైన గరుత్మంతుడు, హనుమంతుడు ఒకే శిలపై వెలసి ఉండటం భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఆలయానికి ఉత్తర దిశలో పెద్ద బండ సొరికెలో లక్ష్మీ నరసింహస్వామి వెలిశారు. గర్భగుడిలోని ఈ అరుదైన శిల్ప రూపాన్ని దర్శించేందుకు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 74 అడుగుల ఎత్తైన అభయ ఆంజనేయ స్వామి విగ్రహం తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ఆంజనేయ విగ్రహంగా నిలిచింది. స్వామివారి ముందు ఏర్పాటు చేసిన 10 అడుగుల గరుత్మంతుని విగ్రహం ఆలయానికి



మరింత ఆధ్యాత్మిక శోభను తెచ్చింది. ఈ విగ్రహాలను దర్శించేందుకు భక్తులు, పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ధర్మకర్తలు బెజుగం నర్మద, రవీంద్ర ప్రసాద్ దంపతులు భక్తి సంకల్పంతో స్నేహితులు,దాతలు, భక్తుల సహకారంతో సుమారు కోటి యాభై లక్షల రూపాయలు వెచ్చించి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆలయ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. నిత్యపూజలు, అర్చకుల వసతి, నవగ్రహాల ప్రతిష్ట, తాగు నీటి వసతి వంటి సదుపాయాలతో ఆలయ రూపు రేఖలను పూర్తిగా మార్చి వేశారు. ప్రతి సంవత్సరం హనుమాన్ దీక్షల సందర్భంగా హనుమాన్ దీక్ష చేపట్టిన వారికి దాతల సహకారంతో 41 రోజుల పాటు ఉచిత అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు 500 మంది వరకు హనుమాన్ భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చే వేలాది హనుమాన్ మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఇరవై వేల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. మంగళవారం ఆలయ ప్రాంగణానికి అంజనాద్రి అని నామకరణం చేసి 12 గదులతో కూడిన అన్నప్రసాద వితరణ కేంద్ర భవనానికి మాజీ మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా షాకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నర్మద రవీంద్ర ప్రసాద్ దంపతులు, పురోహితులు శ్రీపాద శర్మ బృందం, నర్సింలు, కలకుంట్ల నర్సింహులు, జంగిటి స్వామి, రమేశ్, ఆలయ నిర్వహణ కర్త చల్లారం రమేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా చంద్రగ్రహ పునః ప్రతిష్ట

**-హనుమాన్ జయంతి వేడుకలు**
**-ఆలయ అభివృద్ధికి వంద రాజేశ్వర్ రెడ్డి విరాళం**

**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 12:**
నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి మంగళవారం దర్శించుకుని ఆలయ అభివృద్ధికి విరాళం అందించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఆలయ అభివృద్ధి కోసం వంగ రాజేశ్వర్ రెడ్డి రూ. పదివేలు విరాళంగా అందించి తన భక్తి చాటుకున్నారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. హనుమాన్ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అంతకు ముందు గ్రామ పురోహితుడు అదిరాల సాయినాథ శర్మ ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితులు జన మంచి సీతారామ శర్మ వైదిక నిర్వహణలో ఆలయ పూజారి శ్రీమంతుల కొండలచారి తదితరులు నవగ్రహాలలో చంద్రుని విగ్రహ పునః ప్రతిష్ఠించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక హోమాలు, పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట సర్పంచ్ సంగు పురెందర్, ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, కాచగోని నర్సింలు, ఎన్న రాజు, రాముల పేట తిరుమల రెడ్డి, చిలుకల పెద్ద తిరుపతిరెడ్డి, పులగూర్ల కనకారెడ్డి, పులగూర్ల రాజు, పులగూర్ల మాధవరెడ్డి, గజ్జెల యాదిరెడ్డి, గరిపల్లి యాదగిరి, గజ్జెల మధు, మల్కి మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నీ నెరవేరుస్తుంది..

**-గ్రంథాలయం అంటే ఒక దేవాలయం..**
**-నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 13**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నీ నెరవేరుస్తూ వస్తుందని నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం స్పష్టం చేశారు. మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం కార్యాలయంలో గ్రంధాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. గ్రంథాలయం అంటే ఒక దేవాలయని ప్రతి ఒక్క విద్యార్థికి ఇది దేవాలయంగా నిలుస్తుందని చెప్పారు. జిల్లాలో ఉన్న 17 గ్రంధాలయాల్లో చదువుతోపాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉన్నతమైన అవకాశాలు, వసతులు కల్పించే విధంగా తోడ్పడుతానని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నమ్ముకున్న వారికి తప్పకుండా అవకాశం వస్తుందని గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో నెంబర్ సూర్య వర్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంద పాండు, శ్రీశైలం ముదిరాజ్, పార్టీకి చెందిన నాయకులు పలు మండల ల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రమాదాలకు నిలయంగా మోరి నిర్మాణం కోసం తీసిన గుంత

**-అసంపూర్తిగా765డిజి మోరి నిర్మాణ పనులు**
**- ఆందోళనలో గ్రామస్తులు**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 12**
రామాయంపేట మండల పరిధిలోని కోనాపూర్ బస్టాండ్ సమీపంలో అసంపూర్తిగా వదిలేసిన 765 డిజి రహదారి డ్రైనేజీ కాలువ పనులు ప్రజల పాలిట శాపంగా మారాయి. ప్రధాన కూడలి వద్ద కాలువ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో 765 డిజి మోరి నిర్మాణం కోసం తీసిన గుంత ప్రమాదకరంగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ కాలువ గుంత కన్పించక ద్విచక్ర వాహనదారులు కింద పడి ప్రమాదానికి గురై గాయాల పాలవుతున్నారని అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తక్షణమే నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు




# బొమ్మిడి అమూల్యా రెడ్డికి మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభా పురస్కారం

**-పదవ తరగతి పరీక్షల్లో జిల్లా టాపర్ గా నిలిచినందుకు ఎంపిక**
**-అమూల్యా రెడ్డి తో పాటు తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయునికి సన్మానం**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 12:**
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి బొమ్మిడి అమూల్యా రెడ్డి మహాత్మా జ్యోతిబా పూలే పురస్కారం అందుకున్నారు. నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బొమ్మిడి లలిత, మాధవరెడ్డి దంపతుల కూతురు పెద్ద కుమార్తె బొమ్మిడి అమూల్యారెడ్డి నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.సి. చదివింది. గత మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15 వ తేదీ వరకు జరిగిన ఎస్సెస్సీ 2026 పబ్లిక్ పరీక్షలు రాసింది. ఏప్రిల్ 30వ తేదీన ప్రకటించిన ఫలితాల్లో 600 మార్కులకు 587 మార్కులు సాధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు పొందింది. జిల్లా టాపర్‌గా నిలిచి ప్రతిభ కనబరిచిన అమూల్యా రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా టాపర్ బొమ్మిడి అమూల్యా రెడ్డికి నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి చేతుల మీదుగా "మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభ పురస్కారం" అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమూల్యారెడ్డితో పాటు, ఆమె తల్లిదండ్రులు బొమ్మిడి లలిత, మాధవరెడ్డి, నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణలు నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అమూల్యారెడ్డికి అవార్డు లభించడంతో పాఠశాలకు, మండలానికి మంచి గుర్తింపు లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.






# ప్రధాని మోదీ సభకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**సిద్దిపేట టైమ్స్ రామాయంపేట మే 12 ***
మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని దామర చెరువు గ్రామానికి చెందిన సౌడ స్వామి (43) అనే వ్యక్తి ఆదివారం నుండి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు స్వామి వెళ్లారు. సభ ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంలో అత్వెల్లి సమీపంలో భోజనం కోసం బస్సు దిగారు. అనంతరం మళ్లీ బస్సు ఎక్కకపోవడంతో తోటి వారు గాలించినా ఆచూకీ లభించలేదు. వృత్తిరీత్యా వ్యవసాయ కూలి అయిన స్వామి కోసం కుటుంబ సభ్యులు అన్ని చోట్లా వెతికినా ఫలితం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఎవరైనా ఆచూకీ కనుగొంటే 9676258901 లేదా 8096610059 నంబర్లకు సమాచారం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కూడా విచారణ చేపట్టారు.





# ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యం

**దౌల్తాబాద్ మే 12 (సిద్దిపేట టైమ్స్):**
రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్వనూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, కార్మికులు మరియు సాధారణ ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సేవలో ముందుంటుందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, స్థానిక ప్రజలు లాభపడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారెడ్డి, ఉషనగల్ల స్వామి, నర్సింగరావు, యూసుఫ్, నాగేశ్వర రావు, వెంకట్, స్వామి, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్పి రమ్య

***సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 12 ***
రామాయంపేట మండల పరిధిలోని కాట్రియాల గ్రామంలో సాగుతున్న ఉపాధి హామీ పనులను సోషల్ ఆడిట్ డీఆర్పీ రమ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పనుల నిర్వహణ, కూలీల హాజరు పట్టికలు మరియు వేతనాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో పారదర్శకత ఉండాలని, అవినీతికి ఏమాత్రం తావులేకుండా పనులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలకు పని ప్రదేశంలో తాగునీరు, నీడ, మరియు ప్రథమ చికిత్స కిట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామ సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తాతో కలిసి పనుల నాణ్యతను పరిశీలించిన ఆమె, నిబంధనలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం యాదవ్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**-పాలమూరు జిల్లాలో భక్తులతో పులకించిన ఆంజనేయ స్వామి దేవాలయాలు**
**-సాంప్రదాయ రీతిలో పూజలు**
**-దమగ్నాపూర్ లో ఎమ్మెల్యే జిఎంఆర్, పాలమూరులో ఎమ్మెల్యే యెన్నం పూజలు**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**
మహబూబ్ నగర్ జిల్లాలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏడాది జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయాలలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆంజనేయ స్వామి వారి మూలవిరాట్ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఈ పూజలు నిర్వహించారు. మహబూబ్ నగర్ లోని రాంనగర్, దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో విశేష దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆంజనేయ స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ లో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సింహగిరి క్షేత్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ :-**

ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రతి పేదవారి కుటుంబంలో కూతురు పెళ్లికి ప్రభుత్వం ద్వారా కల్యాణ లక్ష్మి పథకం తో ఎంతో సహాయపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మూల శివాని, ఎండి సభా సుల్తానా, కొక్కొండ కృష్ణవేణికి సంబంధించిన ముగ్గురికి కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామ సర్పంచ్ కందల రాజనర్సింహ, మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైపాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు సత్యనారాయణ, సలీం, కార్యదర్శి రమేష్ పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

**సిద్దిపేట ట్రైన్స్ రామాయంపేట మే 12 ***

రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. అక్కన్నపేట గ్రామం నుండి రామాయంపేట వైపు బైక్ పై వస్తుండగా, స్థానిక నవాబ్ ఇరానీ టీ పాయింట్ సమీపంలో బైక్ అదుపుతప్పి వేగంగా డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న అక్కన్నపేటకు చెందిన ఇద్దరు యువకులకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనం ద్వారా వారిని చికిత్స నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ప్రమాదానికి సంబంధించిన భీకర దృశ్యాలు టీ పాయింట్‌లోని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు జాప్యాన్ని పరిష్కరిస్తాం



**-రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**

**సిద్దిపేట టైమ్స్ మిరుదొడ్డి మే 12 :**

ద్దిపేట జిల్లా మీరుదొడ్డి మండల వ్యవసాయ మార్కెట్ ను రాష్ట రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మంగళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా పొద్దుతిరుగుడు,మొక్క జొన్న పంటలను తీసుకువచ్చి నెల రోజుల పైనా అవుతుందని మార్కెట్లో పడిగాపులు కాస్తున్నామని, మొక్క జొన్న పంట ఎకరాకు సుమారు 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని,కానీ ఎరకు 26 క్వింటాలు కొనుగోలు చేస్తున్నారని రైతులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలు సానుకూలంగా విన్న చైర్మన్ అనంతరం మాట్లాడుతూ మొక్క జొన్న పంట అధిక దిగుబడి వచ్చిందని కొనుగోలు జాప్యం కొంత ఆలస్యం నిజమే అని కొనుగోలు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో నాయకులు శ్రీధర్,అంజిరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# 14వ తేదీ నాటి ప్రమాణ స్వీకారానికి తరలి రావాలి

**సిద్దిపేట టైమ్స్ బడంగ్పేట్ ప్రతినిధి :**

ఈనెల 14వ తేదీన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా ఎన్నికైన బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా ఎన్నికైన పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బ్రాహ్మణ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బ్రాహ్మణ సంఘ నాయకులు మంగు రాఘవరావు, జనగామ ఉమా శంకర్ రావు, గౌరారం అనిల్ కుమార్, రాయప్రోలు సుబ్రహ్మణ్యం, నవీన్ కుమార్ లు కోరారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మాట్లాడుతూ హైదరాబాదులోని నాగోల్ వసంత విహార్ లో జరిగే ఈ కార్యక్రమానికి శ్రేయోభిలాషులు, బ్రాహ్మణ బంధువులు వివిధ జిల్లాల నుండి అర్చకులు పురోహితులు వేద పండితులు అన్ని శాఖల బ్రాహ్మణులు తరలి రావాలని కోరారు.








# ప్రమాదాలకు నిలయంగా ధర్మారం చౌరస్తా..!

**- 765DG జాతీయ రహదారిపై 'రక్త'పాతం**
**- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం.**
**- ఇంకెన్నాళ్లు ఈ మరణమృదంగం..?**
**- స్పందించని అధికారులు..? బలైపోతున్న ప్రాణాలు..**

**సిద్దిపేట టైమ్స్ మిరుదొడ్డి,అక్బరుపేట/భూంపల్లి మే**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామం మీదుగా వెళ్తున్న 765DG నేషనల్ హైవే ఇప్పుడు ప్రయాణికులకు శాపంగా మారింది.నిత్యం రద్దీగా ఉండే ఈ హైవేపై ధర్మారం చౌరస్తా ప్రాణాలు తీసే యమపాశంగా తయారైంది. అతివేగంతో దూసుకొస్తున్న భారీ వాహనాలు, సరైన రక్షణ చర్యలు లేని చౌరస్తాతో ప్రయాణికుల, వాహనదారుల ప్రాణాలను గాలిలో కలిపేస్తున్నాయి. వరుస ఘటనలతో కుటుంబాల్లో కన్నీళ్లు మిగులుతున్నాయి.గత కొద్ది కాలంగా ఈ చౌరస్తా వద్ద ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. రెండు నెలల క్రితం లింగుపల్లికి చెందిన గంగయ్య బస్సు దిగి రోడ్డు దాటుతుండగా లారీ రూపంలో మృత్యువు కబళించింది. తాజాగా గడిచిన ఆదివారం సాయంత్రం దుబ్బాకకు చెందిన పోచయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. ఆరు నెలల క్రితం ఒక డీసీఎం వాహనం డివైడర్ పై ఉన్న ఇనుప జాలీలను ఢీకొన్న ఘటన ఈ చౌరస్తా వద్ద ప్రమాద తీవ్రతకు అద్దం పడుతోంది.అధికారుల నిర్లక్ష్యం..?పెచ్చరిల్లుతున్న అతివేగం హైవేపై వాహనాలు నియంత్రణ లేని వేగంతో దూసుకుపోతున్నాయి.గ్రామం నుంచి హైవే వైపు వచ్చే వాహనదారులకు, వేగంగా వచ్చే భారీ వాహనాలకు మధ్య కనీసం అప్రమత్తం చేసే సంకేతాలు గానీ, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు పోలీసులు వచ్చి కేసులు నమోదు చేయడం మినహా, శాశ్వత నివారణ చర్యలు చేపట్టడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల డిమాండ్ధర్మారం చౌరస్తా వద్ద భారీకేడ్లు ఏర్పాటు చేయాలి. స్పీడ్ గన్ల ద్వారా వేగాన్ని నియంత్రించాలి. ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసి మరో ప్రాణం పోకుండా చూడాలన్నారు. ఇకనైనా పోలీస్ ఉన్నతాధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన రక్షణ చర్యలు చేపట్టాలి. ధర్మారం చౌరస్తా వద్ద మరో కుటుంబం వీధిన పడకముందే బారికేడ్లు, వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి..

**-బాధిత బాలికకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్.**
**-కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 12***



మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు డిమాండ్ చేశారు.మంగళవారం మెదక్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌పై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేసు దర్యాప్తులో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు.చట్టం అధికార పార్టీకోలా, సామాన్య ప్రజలకోలా వేర్వేరుగా అమలవుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన బిఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసే పోలీసులు, ఈ ఘటనలో మాత్రం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు.దేశంలో మహిళల రక్షణ, బాలికల భద్రత గురించి పెద్ద ఎత్తున మాట్లాడే నాయకుల కుటుంబ సభ్యులే ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవడం దురదృష్టకరమని అన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సామాన్యుడైనా - కేంద్ర మంత్రిపుత్రుడైనా ఒకే విధమైన న్యాయం జరగాలని స్పష్టం చేశారు.కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని కాపాడేందుకు రాజకీయ ప్రభావం ఉపయోగించకూడదని హెచ్చరించారు. బండి సంజయ్ కుమార్ తన కుమారుడిని రక్షించేందుకు అధికార ప్రభావాన్ని వినియోగిస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కుమ్మక్కై కేసు దర్యాప్తును బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.మహిళల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ పార్టీ కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణగౌడ్, లింగారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఆర్కే. శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాలశిక్షణ కార్యక్రమం

**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్/తూప్రాన్ :-**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో "అమ్మకు అక్షరమాల" నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమంపై రిసోర్స్ పర్సన్స్‌కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అధ్యక్షత వహించగా, వయోజన విద్య ఆధ్వర్యంలో మెప్మా జిల్లా అధికారి హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని తెలిపారు. వారిని మూడు నెలల పాటు "అమ్మకు అక్షరమాల" ద్వారా చదవడం, రాయడం నేర్పించి నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే "ఉల్లాస్" పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు కనీసం సంతకం చేసే స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు.రిసోర్స్ పర్సన్స్ గ్రామాల్లో నిరక్షరాస్యులకు సమర్థవంతంగా బోధన అందించి వారిలో అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ, ఆసియా, ఎస్‌జిహెచ్ మహిళలు, రిసోర్స్ పర్సన్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా పంచముఖి ఆంజనేయస్వామి దశమ వార్షికోత్సవం

**- ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 12 ***



మండల కేంద్రంలోని రెడ్డి కాలనీలో కొలువై ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ దశమ వార్షికోత్సవం, హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం కన్నులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే అర్చకులు శాస్త్రోక్తంగా గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. స్వామివారికి 108 కలశాలతో విశేష అభిషేకం, పంచామృతాభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో లోకకల్యాణార్థం జరిపిన హోమాలు, యజ్ఞయాగాల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా



ఏర్పాటు చేసిన కుంకుమార్చన పూజలు భక్తిభావంతో సాగాయి.హనుమన్నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రెడ్డి కాలనీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ భారీగా అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. వచ్చిన ప్రతి భక్తుడికి ఆలయ కమిటీ వారు అన్నప్రసాదాన్ని అందజేసి తమ భక్తి చాటుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. రామాయంపేట పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. భక్తి, శ్రద్ధల నడుమ హనుమాన్ జయంతి వేడుకలు జయప్రదంగా ముగిశాయి.



మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టిన డీఎస్పీ ప్రసన్నకుమార్



మరో నిందితుడు ఎప్రైజర్ శ్రీనివాస్ చారి



బ్యాంకు మేనేజర్ ప్రధాన నిందితుడు యాదం అనిల్

# జిల్లా కేంద్రం లోని ఆదర్శ కోపరేటీవ్ అర్బన్ బ్యాంక్ లో ఘరానా మోసం

**-179'54 కోట్లు కొల్లగొట్టిన బ్యాంక్ మేనేజర్ అనిల్...**
**-నకిలీ బంగారం తో 16 అకౌంట్ల ద్వారా డబ్బులు దండుకుని. చేతులు ఎత్తేసిన మేనేజర్.. అనిల్...**
**-ఎప్రైజర్( గోల్డ్ తనిఖీ పర్సన్ ) తో సహా 4 గురు పై కేసు నమోదు ..**
**-పరారీలో ప్రధాన నిందితుడు...**
**-మేనేజర్ భార్య తో సహా ముగ్గురు అరెస్ట్....**
**-వివరాలు వెల్లడించిన డీఎస్పీ ప్రసన్నకుమార్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 12**

జిల్లా కేంద్రమైన మెదక్ లోని ఆదర్శ కోపరేటీవ్ అర్బన్ బ్యాంక్ లో మేనేజర్ అనిల్ చేసిన ఘరానా మోసం 16 అకౌంట్ల ద్వారా నకిలీ బంగారం బ్యాంక్ లో తాకట్టు పెట్టుకొని 179,54 కోట్లు డబ్బులు మళ్లించి చీటింగ్ చేసి బెట్టింగ్ లో పెట్టీ దర్జాగా చేతులు ఎత్తేసిన బ్యాంకు మేనేజర్ అనిల్ తో సహా భార్య... శ్రావతి, బ్యాంక్ గోల్డ్ తనిఖీ అధికారి శ్రీనివాస్ చారి,(ఎప్రైజర్) బ్యాంక్ మేనేజర్ స్నేహితుడు సుబ్రమణ్యం పై పోలీసులు కేసు నమోదు చేశారు.ప్రధాన నిందితుడు కామారెడ్డికి చెందిన యాదం అనిల్ పరారీలో ఉండగా ,ఆయన భార్య స్రవంతి,బ్యాంక్ గోల్డ్ తనిఖీ అధికారి, (ఎప్రైజర్) శ్రీనివాస్ చారి,మేనేజర్ అనిల్ స్నేహితుడు సుబ్రమణ్యం ను మంగళ వారం సాయంత్రం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ మహేష్ లు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.మెదక్ పట్టణంలో ఆదర్శ కోపరేటీవ్ అర్బన్ బ్యాంకు మెదక్ బ్రాంచ్ లో Rs 179.54 లక్షల మోసం కేసులో ముగ్గురు నిందితులను పట్టు కోవడం జరిగింది ఈ కేసులో ప్రదాన నిందితుడు యాదం అనిల్ మెదక్ ఆదర్శ కోపరేటీవ్ అర్బన్ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తూ అతని బార్య,స్నేహుతులు మరియు ఇతరుల adhar, PAN card లు తీసుకుని ఆ పేపెర్ల మీద నకిలీ బంగారం పెట్టి పెద్ద మొత్తంలో లోన్ లు తీసుకోవడం జరిగింది. అలాగే 2 ATM ల నుండినగదు ని డిపాజిట్ చేసేటపుడు కొంత కొంత డబ్బులు పక్కన పెట్టి అలా సుమారు 31.35 లక్షలు నగదు ని కూడా మోస పూరితంగా బ్యాంకు ని మోసం చేసి వాడుకున్నాడు .2 వ నిందితుడు శ్రీనివాస చారి నకిలీ బంగారం ని తనికి చేసి, ఒరిజినల్ అని చెప్పి బ్యాంకు ని మోసం చేయడం లో ప్రధాన పాత్ర వహించాడు. 3వ నిందితుడు సుబ్రమణ్యం మేనేజర్ యాదం అనిల్ కి స్నేహితుడు. యాదం అనిల్, సుబ్రహ్మణ్యం& అతని బార్య ల యొక్క adhar, PAN card లు వాడుకుని నకిలీ బంగారం పెట్టి లోన్ లు తీసుకుని ఇద్దరు వాడుకున్నారు .4 వ నిందితురాలు యాదం స్రవంతి యాదం అనిల్ యొక్క బార్య. యాదం అనిల్ స్రవంతి యొక్క adhar, PAN card లు వాడుకుని నకిలీ బంగారం పెట్టి లోన్ లు తీసుకుని ఇద్దరు వాడుకున్నారు. గతంలో కూడా యాదం అనిల్ ఆంధ్రప్రదేశ్ వెలిపాడు P.S పరిదిలో కూడా A.P. గ్రామీణ వికాస్ బ్యాంక్, Velairpadu మండల్ బ్రాంచ్ లో కూడా పోలవరం నిర్వాసితులని & గిరిజనులను మోసం చేసి Rs. 11,82,487/ డబ్బులు వాడుకుని జైలు కి పోయినాడనీ డీఎస్పీ ప్రసన్నకుమార్ చెప్పారు.ప్రస్తుతం యాదం అనిల్ పరారిలో ఉన్నాడు. మిగిలిన 3 నిందితులను అరెస్ట్ చేసి కోర్టు నందు హాజరు పరచడం జరిగింది. ఈ కేసులో 16 అకౌంట్లను పరిశీలించి దర్యాప్తు చేయనున్నట్లు డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సి ఐ మహేష్ లు వెల్లడించారు. ఆదర్శ కోపరేటీవ్ అర్బన్ బ్యాంక్ సి ఇ ఓ వెంకట రమణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ స్పష్టం చేశారు.

# గొట్టం మాధవి జ్ఞాపకార్థం అంబలి వితరణ

***దౌల్తాబాద్‌లో వేసవి దాహార్తి తీర్చేందుకు సేవా కార్యక్రమం**
**– మాజీ సర్పంచ్ మాదంశెట్టి భద్రయ్య**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

దౌల్తాబాద్ మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో గొట్టం మాధవి జ్ఞాపకార్థం అంబలి వితరణ కార్యక్రమాన్ని మంగళవారం సేవా భావంతో నిర్వహించారు.

గత ఎనిమిది సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ కారణంగా దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గొట్టం మాధవి స్మృతిని సజీవంగా ఉంచుతూ, హనుమాన్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మాధవి భర్త గొట్టం నరేష్ (మెకానిక్) ముందుండి సహకారం అందించగా, గ్రామ ప్రజల దాహార్తిని తీర్చే లక్ష్యంతో అంబలి వితరణను విస్తృతంగా నిర్వహించారు.వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, పాదచారులు, రైతులు, వృద్ధులు, కూలీలు వంటి వర్గాలకు ఈ అంబలి వితరణ ఎంతో ఉపశమనం కలిగించింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యక్రమానికి తరలివచ్చి అంబలిని స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, మాజీ సర్పంచ్ మాదంశెట్టి భద్రయ్య మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడం గొప్ప పుణ్యకార్యమని పేర్కొన్నారు. అన్ని దానాల్లో అన్నదానం మిన్న. ముఖ్యంగా వేసవిలో అంబలి వితరణ అనేది ప్రజల ఆరోగ్యానికి, దాహార్తి నివారణకు ఎంతో ఉపయోగకరమైన సేవా కార్యక్రమం అని తెలిపారు.అలాగే ఇలాంటి కార్యక్రమాలు కేవలం ఒక రోజు కోసం కాకుండా, నిరంతరం కొనసాగితే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, గ్రామ పెద్దలు, మాధవి కుటుంబ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమానికి సహకారం అందించారు.



# ఆధునిక పంటల సాగుపై దృష్టి సారించాలి





**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ :-**

రైతులు పంటల సాగులో ఆధునిక వంగడాలపై దృష్టి సారించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం మనోహరాబాద్ మండలం లోని కొనాయిపల్లి మధిర గ్రామం ధర్మరాజ్ పల్లి, మనోహరాబాద్ లో రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పంటల సాగు న పద్ధతులపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సుకృత్, మాదవి, సరితా దేవి, రజినీ దేవి, ఏఈవో లు సచిన్, నరేందర్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.


# పొద్దు తిరుగుడు కొనుగోలు చేయాలని రైతులు ధర్నా

**-రైతులు నిరసన తెలుపుతూ దున్నపోతు తో మార్కెట్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ**

**సిద్దిపేట టైమ్స్ మే 12:**

అరుగాలం కష్టించి పండించిన పొద్దు తిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై రైతన్నలు ఆగ్రహంతో రోడ్డెక్కారు. మార్కెట్ యార్డులో ధాన్యం పోసి 40 రోజులు దాటినా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతుల సహనం చెల్లాచెదురైంది. రైతు చెమటకు విలువ లేదాపంట పండిస్తే పట్టించుకునే ప్రభుత్వం ఎక్కడ అంటూ రైతన్నలు దున్నపోతును పట్టుకొని తొగుట మార్కెట్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దున్నపోతుతో కార్యాలయంలోకి వెళ్లి తమ గోడును అధికారుల ముందు వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు వినూత్నంగా ఆందోళన చేపట్టారు.ఈ ఆందోళనలో రైతులకు మద్దతుగా సొసైటీ చైర్మన్ కె. హరికృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి , సుతారీ రమేష్,బండారి స్వామి గౌడ్,రాము,ఆంజనేయులు,తదితరులు పాల్గొని రైతన్నలకు సంఘీభావం తెలిపారు.





# నేడు కురుమూర్తి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం

**-మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి పాల్గొననున్న ఎమ్మెల్యే జిఎంఆర్**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇంత క్రితం ఉన్న పాలకమండలి సభ్యుల పదవీకాలం పూర్తి కావడంతో నూతన పాలక మండలి ఖరారైంది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక మరియు యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హాజరవుతున్నారు. ఉదయం 11:30 గంటలకు దేవస్థానం వద్ద నూతన పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.







# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన గద్దె గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జాఫర్ కుమారుడి వివాహ వేడుకకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

భక్త వీర హనుమాన్ జయంతి వేడుకలు చేర్యాల, కొమరవెల్లి మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ శ్రీరామదూతాయ నమః అంటూ ఆ శ్రీరామచంద్రుని, భక్త హనుమాన్ నామస్మరణ చేస్తూ తరలిన ర్యాలీ కార్యక్రమంలో చేర్యాల పట్టణమంతా భక్తి పారవశ్యంలో మునిగింది. ఈ హనుమాన్ జయంతి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ భక్తి భావాన్ని చాటారు.



# కొత్తకోటలో హనుమాన్ శోభాయాత్ర

**-హాజరైన కొండ ప్రశాంత్ రెడ్డి**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రశాంత్ రెడ్డి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మన హిందూ ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలి విత్తనాలు, ఎరువుల సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట,మే 12**

జిల్లాలో నకిలి విత్తనాలు, ఎరువుల సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో టాస్క్ ఫోర్స్ కమిటీ కార్యాచరణ ప్రక్రియ గూర్చి వ్యవసాయ శాఖ ఏడిఏ, ఎంఏఓ, పోలీస్ అధికారులకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే ఖరీఫ్ సీజన్ సంబంధించి రైతులకు మేలి రకమైన విత్తనాలను అందించడం కోసం టాస్క్ ఫోర్స్ బృందం పని చెయ్యాలని ఆదేశించారు. నియోజవర్గ, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ లు ఏర్పాటు చేసి ఆయా రైతులతో సమావేశాలు నిర్వహించి నకిలీ విత్తనాలు గుర్తించడం, ఎరువులు అక్రమ రవాణా, పర్టిలైజర్ వాడకం గూర్చి రైతులకు అవగాహన కల్పించాలి.టాస్క్ ఫోర్స్ బృందం లైసెన్స్ పర్టిలైజర్ షాప్ లను తనికి చెయ్యాలని అక్రమంగా ఏదైనా క్రయ విక్రయాలు జరిపితే యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే సబ్సిడీ అందించే యూరియా, ఇతర ఎరువుల అక్రమ రవాణా అరికట్టాలని ఆదేశించారు.ఖరీఫ్ సీజన్ కి విత్తనాలు లైసెన్స్ కలిగిన వారు డీలర్ వద్ద మాత్రమే అమ్మేలగా, విత్తనాలు ప్యాకెట్ లో మాత్రమే కొనుగోలు చేసేలా మంచి విత్తనాలు మాత్రమే రైతుకు అందేలా చూడాలని నకిలీ విత్తనాలు అమ్మితే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే గడ్డి మందులు, ఎచ్ డి కాటన్ విత్తనాలు, సాగు చెయ్యడం నిషేధం అని అనుమతి లేని ఫర్టిలైజర్ లు సైతం అమ్మితే కేసులు బుక్ చెయ్యాలని ఆదేశించారు.ఏ ఒక్క ఫర్టిలైజర్ షాపులు వదలకుండా టాస్క్ ఫోర్స్ బృందం రైడింగ్ చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి పాల్గొన్నారు.

# కొనుగోలు వేగవంతం చేసేందుకు అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా చర్యలు





**- జిల్లా కలెక్టర్ కే. హేమావతి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 12**

జిల్లాలో వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం మరింత కట్టుదిట్టంగా చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ కే. హేమావతి ఒక ప్రకటనలో తెలిపారు. 202526 రబీ కాలానికి సంబంధించి వరిధాన్యం కొనుగోలుకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టరేట్లో 24 గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ (నెంబర్ 7995050809 ) ఏర్పాటు చేసి ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ, కేంద్రాల నుండి మిల్లుల వరకు రవాణా, రైస్ మిల్లులలో ఎప్పటికప్పుడు ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవడం, రైతులకు మూడు రోజులలో పేమెంట్ జరిగేలా చూసేందుకు ఆ కంట్రోల్ రూమ్ లో రవాణా శాఖ, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, జిల్లా సహకార శాఖ, డిఆర్డిఓ మరియు పౌరసరఫరాల శాఖ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం ఈ సీజన్లో జిల్లాలో 90 వేల మంది రైతుల నుండి 3 లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, కాగా ఈ సీజన్లో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం సేకరణ అంచన వేశామని ఇప్పటివరకు జిల్లాలో 17వేల మంది రైతుల నుండి 1లక్ష 1 వెయ్యి మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి పేమెంట్ కోసం జనరేట్ చేయగా, 8 వేల మంది రైతుల ఖాతాలలో పేమెంట్ జమ చేయడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు, మిల్లర్లు సహకరించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద మొత్తం 250 లారీలు, 200 ట్రాక్టర్లు అందుబాటులో ఉంచి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. మిల్లుల వరకు రవాణాకు ప్రాబ్లం రాకుండా రైతులు సొంతగా ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకుంటే వాటికీ కూడా బిల్లులను చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 54 రైస్ మిల్లులో 950 మంది హమాలీలు ప్రతిరోజు ధాన్యాన్ని అన్లోడ్ చేస్తున్నారని ధాన్యం దించుకోవడానికి జాప్యం జరగకుండా మరింత వేగంగా అన్లోడ్ చేయడం కోసం మరో 950 హమాలీలను నియమించుకోవాలని మిల్లర్లకు సూచించారు. అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకునేందుకు రైతులు కచ్చితంగా టార్పాలిన్ కవర్లను ధాన్యంపై ఉంచి వాటిపైన ఏదైనా బరువులను ఉంచాలని అన్నారు. ధాన్యం సేకరణ చేసిన వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్రక్ షీట్ జనరేట్ చేసి ఆన్లైన్లో పొందుపరచాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ చేసుకున్న వెంటనే ఎక్నాలెడ్జ్మెంట్ ఇవ్వాలని తద్వారా మూడు రోజులలోనే రైతులకు పేమెంట్ పడుతుందని జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రంగానికి రైతులు, మిల్లర్లు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో కోరారు.

# మెదక్ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు...



**-గణపతి హోమం...**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 12**

మెదక్ పట్టణం గోసముద్ర తటాక తీరాన వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశాను గత ధర్మకర్త కాకులవరం మధుసూదనాచారి ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి ఆవు పాలతో అభిషేకం, మహాఅలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ గావించారు. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, లోక కల్యాణార్థం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేశారు. మెదక్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది.







# రైతులను రెచ్చగొడుతున్న హరీష్ రావు

**- వ్యవసాయంపై బి ఆర్ ఎస్ నాయకులు రాజకీయం చేయొద్దు**
**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం**
**- రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డి**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 12**

మెదక్ జిల్లాచేగుంట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి భవాని రెడ్డిలతో కలిసి పరిశీలించారు, చేగుంట మండల కేంద్రానికి చేరుకున్న ఆయనను ముందుగా స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరం కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు, కర్నాల్ పల్లి కొనుగోలు కేంద్రం వద్దకు వ్యవసాయ కమిషన్ చైర్మన్ వస్తున్నట్లు ఎవరికి సమాచారం ఇవ్వకుండానే రావడంలో రైతులకు ఏమి లాభమని బీఆర్ఎస్ నాయకులు కర్నాల్ పల్లి ఉపసర్పంచ్ శివ ఆగ్రహం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ నాయకులకు శివ మాట మాట పెరగడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది, అక్కడే ఉన్న పోలీసులు పరిస్థితి గమనించి శివ ను బయటకు పంపించడంతో గొడవ సద్దుమణిగింది, రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన మూడు లేదా నాలుగు రోజులలోనే తూకం చేసి అట్టి ధాన్యం కు సంబంధించిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చేపట్టాలని ఆయన నిర్వాహకులకు తెలిపారు, ధాన్యం తూకం చేయాలని పక్కా రసీదులను అందించాలని ఆయన నిర్వాహకులకు తెలిపారు, లారీలు తెప్పించుకునే బాధ్యత రైస్ మిల్లులకు తరలించే బాధ్యత అధికారులది కొనుగోలు నిర్వాహకులదేనని రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని, ఆయన నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు పై ఆయన ఫైర్ అయ్యారు..హరీష్ రావు రైతులను రెచ్చగొట్టే మాటలు మాట్లాడడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. బిఆరెస్ నాయకులు వ్యవసాయం పై రాజకీయం చేయొద్దని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతిపక్ష పార్టీలు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎక్కడ కూడా రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడలేదని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం చేసే విధంగా పోరాడడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తేవడం జరిగిందని తెలిపారు.అకాల వర్షానికి, వడగళ్ళ వర్షానికి దెబ్బతిన్న పంటలకు సంబంధించిన నివేదిక వచ్చాక నష్ట పరిహారం అందివ్వడం జరుగుతున్నారు, ఈ కార్యక్రమం లో డీ ఆర్ డీ ఓ శ్రీనివాస్, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీఓ చిన్నారెడ్డి, ఐకేపీ ఏపీఎం దుర్గా ప్రసాద్, సివిల్ సప్లై అధికారులు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హనుమాన్ మాలధారులకు గాయాలు

**-ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు**
**-ఒకరి పరిస్థితి విషమం**


**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 12:**




దైవ దర్శనానికి వెళ్లి వస్తున్న సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన హనుమాన్ మాలధారులకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. భద్రాది కొత్తగూడెం జిల్లాలో మంగళవారం ఈ ప్రమాదం జరిగింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట, వెంకటాపూర్, అప్పలాయ చెరువు గ్రామాలకు చెందిన సంపత్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, లింగ స్వామి ఐదుగురు కలిసి మంగళవారం తెల్లవారుజామున భద్రాచలం వెళ్లారు. అక్కడ దైవదర్శనం అనంతరం ఉదయం విజయవాడకు వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పామాయిల్ లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయింది. అందులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలు కాగా లింగస్వామి పరిస్థితి విషమంగా ఉంది. నలుగురు హనుమాన్ మాలధారణలో ఉన్న క్షతగాత్రులను సిద్ధిపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. లింగ స్వామి పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సిద్ధిపేటలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బీఆర్ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, రంగు రాజు తదితరులు పరామర్శించారు.





# కేసీఆర్ కు వేయి కళ్ళు.. జర జాగ్రత్త!

కేసీఆర్ విశ్రాంతిలో ఉన్నారని సమైక్య శక్తులు భ్రమలో ఉండొచ్చు. రాజకీయ ప్రాబల్యం కోసం, తద్వారా మళ్ళీ బహుళ లాభాల కోసం దొడ్డి దారిన తెలంగాణలో చొరబడేందుకు ఇదే అదును అని అనుకుంటుండొచ్చు.కానీ ఇక్కడ ఉన్నది కేసీఆర్.ఎక్స్క్లూజివ్ మేధస్సుతోతెలంగాణ జాతిని తన వెంట నడిపించిన, నడిపించగల తానే ఒక అడ్వాన్సుడు ప్రయోగశాల. కేసీఆర్ కు వేయి కళ్ళు.మనస్సు వేగం స్పీడో మీటరుకు అందనిది. ఈ సంగతి తెలిసీతెలంగాణపై పెత్తనం కోసం, తెలంగాణ శిరస్సు హైదరాబాద్ లో ఆధిపత్యానికైసమైక్య బాపతులు ఎపుడూ కాచుకునే ఉండడమే పొలిటికల్ తమాషా! రేషాల తెలంగాణలో ఏవేవో వేశాలు వేసే దుస్సాహసానికి పావులు కదపకుండా ఉండలేరు. పైకి ఏమీ చెప్పినా ,ఎట్లా మెదిలినా సదరు ఉమ్మడి శక్తుల మనసంతా మన రాష్ట్రం మీదే. సందు దొరికితే చాలు దూరేలార కరకాల ప్లాన్లు వేసేందుకు వెనుకాడరు. మన ప్రాంతంలోని కొన్ని తరాలను పీల్చి పిప్పి చేయడంలో ఆరేడు దశాబ్దాలు రుచి మరిగినందున ఓ పట్టాన ఆశలు వదులుకోరు. మన వనరులను మరలా ఆరగించేందుకు పాకులాడకుండా ఉండలేరు. మన వద్ద ఎన్నికలు ఏవైనా ఏదోలా ఎంట్రీ ఇచ్చిపట్టు బిగించేందుకు ఉవ్విళ్లూరుతుంటారు. మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కార్పొరేషన్లలో రాబోయే కొన్ని నెలల్లో ఎలక్షన్లు ఉండనున్నాయి.కార్పొరేటర్ స్థానాల్లో పోటీ చేసి, ప్రాతినిధ్యం పొందడం ద్వారా పునఃప్రవేశానికి, తద్వారా క్రమంగా విస్తరించే కరడుగట్టిన స్వార్థ ప్రణాళికలకు ఒడిగట్టకుండా ఉండలేరు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరణను అడ్డుకునేందుకు చివరి క్షణం వరకు అంతులేని అవరోధాలు సృష్టించి, ఎన్నెన్నో ఎత్తులు వేసిన ఆ తెలంగాణ మహాపరాధుల చేష్టలు, కథలు అన్నీ ఇన్నీ కావు. అట్లాంటి ప్రతికూల కుట్రలు, కుతంత్రాలను తుత్తునియలు చేస్తూ యావత్ తెలంగాణ జాతిని తన వెంట నడిపించారు కేసీఆర్. పవిత్రమైన సంకల్పంతోఅణువణువునా చైతన్యం రగిల్చి తెలంగాణను ఏకం చేశారు.ఏకైక లక్ష్యమైన స్వరాష్ట్ర సాధన అనుభవంలోకి తెచ్చారు. సెపరేట్ స్టేట్అసలు రానే రాదని తుదికంటా తలచిన సమైక్యవాదుల గొంతులో పచ్చి వెలక్కాయ వేసి, తోక ముడిపించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి, ఉనికిలోకి వచ్చిన స్వయం పాలన గొంతు పిసికేందుకు తొలినాళ్ళలోనే ఓటుకు కోట్లతో దుష్టప్రయోగానికి పూనుకొన్నారు. తెలంగాణలో ఇంకా ఏదో లాభపడాలనే ఆశ తమలో బతికే ఉందని ఆ విధంగా పన్నాగం పన్నారు. కానీ ఇక్కడ ఉన్నది కేసీఆర్.అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహిమాన్విత జన సారథి. కేసీఆర్ కు వేయి కళ్ళు. ఆ కళ్ళలోని ఏ ఒక్కటో ఓటుకు కోట్ల లోని లక్షల కుట్రలను నిలువునా పట్టించింది. మూలన నక్కినోళ్ళను లోకం ముందు దోషులుగా నిలబెట్టింది. తట్టా బుట్టా సర్దుకొని తమ రాష్ట్రానికి పోయేలా సాగనంపింది. మన రాష్ట్రంలో ప్రభుత్వం మారిన కొంత కాలానికే మళ్ళీ తెలంగాణ వ్యతిరేక నాయకత్వాల్లో దుర్బుద్ధి మొదలైంది. హైదరాబాద్ లో వాణిజ్య వ్యాపారాలు, ఆస్తులు, కొంపలు కలిగి ఉండడంతో ఆ సాకుతో తమ రాకపోకల్లో మది నిండా వికారపు ఆలోచనలతోనూ ప్రయాణాలు సాగిస్తున్నారు. మన హైదరాబాద్ ను చూస్తే ఆ బాపతులకు ఈర్ష్య పోటెత్తుతుంది. కేసీఆర్ పాలన, భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం లేకపోవడాన్ని ఓ అవకాశంగా అందిపుచ్చుకునే యావలో పడ్డారు. వారి రాష్ట్రంలో కూటమిగా జట్టు కట్టినట్లు మన వద్ద కూడా జాతీయ పార్టీతో కలిసి తమ దురాశను నెరవేర్చుకునే అవకాశాల కదలికలు లేకపోలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్కడ పర్యటించినా సాధారణంగానైతే ఎవరి ఇండ్లకైతే వెళ్ళరు. అలాంటిది తెలంగాణ పర్యటన సందర్భంగా హైదరాబాద్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడి జూబ్లీహిల్స్ నివాసానికి పోయారు. కనీసం గంట పాటు అక్కడే ఉన్నారు. సరిగ్గా సమీప భవిష్యత్తులో హైదరాబాద్ నగర పాలక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో, మరో రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీ ఎలక్షన్లు అనివార్యం అవనున్న దరిమిలా వారి ప్రత్యేక భేటీ ఎందుకో మనమూ గ్రహించాలి.వారి రాష్ట్రం వ్యవహారాల కోసమైతే మనకేమీ ఆక్షేపణ, అభ్యంతరం లేదు. నిజానికి వారి రాష్ట్రంలోనే కలుసుకోవచ్చు. వారి భేటీ మన హైదరాబాద్ గ్రేటర్ ఎన్నికల్లో వ్యూహాలు, తెలంగాణ రాజకీయ సంగతుల కోసమైతే మాత్రం మనం కచ్చితంగా అలెర్ట్ అవుతాం.వాళ్ళిద్దరూ ఏం మాట్లాడుకున్నారో వాళ్ళే చెప్పాలి. లేదా స్పష్టమైన అధికారిక ప్రకటన చేయాలి. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా..తన పొజిషన్ ఏదైనప్పటికీ తెలంగాణకు చీమ కుట్టినా కేసీఆర్ సహించరు. సమైక్య బాపతులు ఏ రూపంలో, ఏ మార్గంలో తెలంగాణ రాజకీయ అధికారంలోకి దూరాలని చూసినా కనిపెట్టగలరు. ఎందుకంటే కేసీఆర్ కు వేయి కళ్ళు. జర జాగ్రత్త! కాళ్ళూ చేతులూ ఆడకుండా ఎట్లా చేస్తారో ఆల్రెడీ ఆ అపకార శక్తులకు ఇదివరకే అనుభవంలో ఉండింది. కేసీఆర్ తడాఖా ఎలా ఉంటుందో సదరు కరడుగట్టిన కంబైన్డ్ లీడర్షిప్ కు బాగా తెలుసు.







**ఫైలింగ్:**
**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**హైదరాబాద్**
**9440850384**